క్లుప్తంగా

తాగునీటి కష్టాలు తీర్చాలని వినతి

ముదినేపల్లి రూరల్: మండలంలోని వణుదుర్రు శివారు కొత్తపల్లిలో తాగునీటి కష్టాలు తీర్చాలంటూ గ్రామస్తులు మొరపెట్టుకుంటున్నారు. ఈ మేరకు వీరంతా సమైక్యంగా ప్రతిపాదన సిద్ధం చేసి లిఖితపూర్వకంగా స్థానిక ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్‌కు బుధవారం అందజేశారు. వివరాల ప్రకారం గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా వాటర్ ట్యాంక్ నిర్మించి తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు రూ.80 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించి ఇప్పటివరకు కార్యాచరణ రూపొందించలేదు. దీంతో గ్రామస్తులంతా చర్చించుకున్నారు. గ్రామంలోని మల్లప్ప రాజ చెరువును మంచినీటి చెరువుగా మార్చి వాటర్ ట్యాంక్ నిర్మించి, తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యేకు లిఖిత పూర్వకంగా తెలియజేశారు.

న్యాయవాది రామచంద్రరావుకు నివాళి



గుడివాడరూరల్: ప్రముఖ న్యాయవాది మాతంగి రామచంద్రరావు(82) ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. కాగా నాగవరప్పాడులోని మాతంగి స్వగృహం వద్ద ఆయన మృతదేహాన్ని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి హరనాథ్, వైస్ ప్రెసిడెంట్ బొల్లవరపు అజయ్‌బాబు, సభ్యులు కె.శివప్రసాద్, అట్లూరి హేమంత్, ఎస్.నాగమణి, పలువురు న్యాయవాదులు సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

వర్షంతో రైతుల హర్షం



తోట్లవల్లూరు: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం రాత్రి కురిసిన వర్షం వరి నారుమడులకు జీవం పోసిందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. నాలుగైదు రోజులుగా వడగాల్పులతో అల్లాడుతున్న వరి నారుమడులకు వర్షం ఎంతో ఉపయోగపడుతుందని రైతులు పేర్కొన్నారు. వర్షం రాకతో నారుమడులు పచ్చదనం సంతరించుకున్నట్లు తెలిపారు.

పోరంకిలో అఖండ అన్నసమారాధన



ఆలయంలో పూజ చేస్తున్న భక్తులు

పెనమలూరు: పోరంకి గ్రామం లక్ష్మీపురం కాలనీలో శ్రీవెంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా అఖండ అన్న సమారాధన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఉదయం శ్రీవారికి లక్ష మల్లెల అర్చన, పుష్ప యాగం చేశారు. దాదాపు ఆరు వేల మంది భక్తులకు అన్నసమారాధన చేశారు. సాయంత్రం సామూహిక విష్ణుసహస్రనామ పారాయణం, నిత్యహోమం, సహస్ర దీపాలంకరణ సేవ జరిపారు. గురువారం మహాపూర్ణాహుతి, వసంతోత్సవం, చక్రతీర్థం, రథోత్సవం, పవళింపు సేవ తదితర కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

పిచికారీపై అవగాహన అవసరం



పొలంలో పురుగుమందు పిచికారీ చేస్తున్న రైతు

పామర్రు: పంటల సాగులో పురుగుమందుల పిచికారీలో రైతులకు తప్పకుండా అవగాహన ఉండాలని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. విత్తనాలు చల్లటం మొదలు, పురుగు మందులను, రసాయన ఎరువులను వాడే విధానంపై రైతులు అధికారుల సూచనలు పాటించాల్సిన అవసరం ఉంది. కొంతమంది పురుగుమందులు, రసాయన ఎరువులను అధికంగా వాడిన ఫలితంగా పంటల ఎదుగుదలపై తీవ్ర ప్రభావం పడుతోంది.

కలుపు మొక్కల నివారణకు..

పంట చేనులో కలుపు మొక్కల నివారణకు విత్తనాలను వేసిన వెంటనే పురుగుమందులను పిచికారీ చేస్తున్నారు. ప్రస్తుత కాలంలో పురుగు నివారణ మందుల వినియోగం పెరగడంతో లాభం కన్నా నష్టమే అధికంగా ఉంటోంది. మందులను అధికంగా వాడకంతో భూసారం తగ్గడంతో పాటు భూమిలో ఉన్న మేలుచేసే వానపాములు వంటి జీవులు చనిపోతున్నాయి. ప్రధానంగా రైతులు ప్రత్తి, మొక్కజొన్న, వరి, పసుపు పంటల్లో క్రిమి సంహారక మందులను వాడుతున్నారు. అయితే ఈ మందులను ట్యాంకులలో కలిపే సమయంలో, పిచికారీ చేసే సమయంలో వ్యవసాయశాఖ అధికారులు సూచనలను తప్పకుండా తీసుకోవాలి. క్రిమి సంహారక మందులను పిచికారీ చేసే సమయంలో రైతులకు రక్షణాత్మకంగా ఉండే పరికరాలు అందుబాటులో ఉన్నాయి. తలకు హెల్మెట్, ముఖానికి మాస్క్, చేతులకు గ్లౌజులు ధరించి మందులను పిచికారీ చేయాలి.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- పురుగు మందులు పిచికారి చేస్తున్న సమయంలో రైతులు, కూలీలు బీడీలు తాగరాదు.
- కళ్లు, నోరు, ముక్కు, ముఖాన్ని శుభ్రం చేసుకోకుండా చేతులతో రుద్దరాదు.
- భోజనం చేసే సమయంలో చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి.
- అలాగే మందులను పిచికారీ చేసిన తర్వాత ధరించిన దుస్తులను శుభ్రంగా ఉతుక్కోవాలి.
- విషప్రభావానికి లోనైతే వెంటనే వైద్యుని సంప్రదించాలి.
- నాటు వైద్యుడిని సంప్రదించి ప్రాణాలమీదుకు తెచ్చుకోవద్దు.
- పిచికారీ సమయంలో శరీరం కనిపించకుండా రక్షణ దుస్తులు ధరించాలి.
- పురుగు మందులు కలిపిన ద్రావణం డబ్బా, సీసాలను కాలువలు, చెరువులలో వేయరాదు. అలాగే ఆ నీటిని తాగరాదు. వాడిన పురుగుమందుల డబ్బాలను వాడకుండా వాటికి రంధ్రం చేసి దూరంగా ఉంచాలి.
- క్రిమి సంహారక మందులను ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే పిచికారీ చేయాలి.
- గాలి వీచే దిశకు ఎదురుగా పిచికారీ చేయరాదు.

సరైన మోతాదులో వాడాలి

సరైన మోతాదులో క్రిమి సంహారక మందులను వాడాలి. మోతాదుకు మించి ఎక్కువ డోస్‌తో వాడితే పంటకు ఉపయోగపడే జీవులు కూడా మృత్యువాత పడతాయని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. 25 డిగ్రీల సెంటిగ్రేడ్ వద్ద పిచికారీ చేయడం ప్రయోజనకరం. పంటలకు తడి అందించిన అనంతరం ఉదయం వేళల్లోనే పిచికారీ చేయాలి. మధ్యాహ్నవేళల్లో పురుగు మందు పిచికారీ చేయడం ద్వారా మందు ఆవిరి అవుతుంది. ఆ సమయంలో పిచికారీ చేయరాదని అధికారులు పేర్కొంటున్నారు.

జాగ్రత్తలు పాటించాలి



రైతులు క్రిమి సంహారక మందులను పిచికారీ చేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలి. పిచికారీ సమయంలో చేతులకు గ్లౌజులు, ముఖానికి మాస్క్ లేకుండా మందులను పిచికారీ చేయరాదు. పంటలకు సరైన మోతాదులో మాత్రమే క్రిమి సంహారక మందులను వినియోగించాలి.

– స్వర్ణలత, ఏడీఏ, పామర్రు

చిన్నారులను అంగన్‌వాడీల్లోనే చేర్పించండి



కూర్మాపురంలో విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేసిన సూపర్‌వైజర్ సత్యశ్రీ



కృష్ణాపురంలో గ్రాడ్యుయేషన్ డేను నిర్వహిస్తున్న అధికారులు



పెనమకూరులో గ్రాడ్యుయేషన్ డే



కొండిపర్రులో గ్రాడ్యుయేషన్ డే

పామర్రు: చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లోనే చేర్పించి, వారి అభివృద్ధికి తోడ్పడాలని సూపర్‌వైజర్ ఎస్.సత్యశ్రీ అన్నారు. స్థానిక ఒకటో వార్డులోని కూర్మాపురంలో అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డేను బుధవారం ఘనంగా నిర్వహించారు. మన అంగన్‌వాడీ పిలుస్తోంది పక్షోత్సవాల్లో భాగంగా అంగన్‌వాడీలోని చిన్నారులు, తల్లులతో గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించారు. అంగన్‌వాడీ నుంచి ప్రైమరీ స్కూల్‌కు వెళ్లే చిన్నారులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ మూడేళ్ల చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. వార్డు మెంబరు కూరపాటి వెంకటేశ్వరరావు, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం శాంతి అంకరవి, అంగన్‌వాడీ కార్యకర్తలు ఎస్.లక్ష్మీ నరసమ్మ, ప్రేమకిరణ్, ఆయాలు దేవమణి, ఆదిశేషు పాల్గొన్నారు.

కృష్ణాపురంలో..

కృష్ణాపురం పంచాయతీలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐదేళ్లు నిండిన చిన్నారులకు బుధవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించామని సూపర్‌వైజర్ మన్నే ఝాన్సీరాణి తెలిపారు. చిన్నారులు ఉన్నత చదువులు చదివి విలువలు గల పౌరులుగా భవిష్యత్‌లో ఎదగాలన్నారు. సర్పంచ్ బలుసులమ, హెచ్‌ఎం పద్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు పీ పరమేశ్వరి, శివలక్ష్మి, ఆనందకుమారి, వెంకటేశ్వరమ్మ, వీరలక్ష్మీ, గంగాభవాని, ప్రశాంతి పాల్గొన్నారు.

తోట్లవల్లూరులో..

తోట్లవల్లూరు: అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమల్లేశ్వరి పేర్కొన్నారు. మండలంలోని పెనమకూరు అంగన్‌వాడీ కేంద్రంలో మన అంగన్‌వాడీ పిలుస్తోంది, గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాలు బుధవారం ఘనంగా జరిగాయి. ఎంఎస్‌కే మనూష, ఏఎన్‌ఎం సురేఖ, ఎంఎల్‌హెచ్‌పీ నీలవేణి, అంగన్‌వాడీ కార్యకర్తలు జ్యోతి, మహాలక్ష్మి, లక్ష్మి, శివగంగ పాల్గొన్నారు.

కొండిపర్రులో..

కొండిపర్రు(పామర్రు): క్రమశిక్షణకు, విద్యకు పునాదిగా అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్‌విజయకుమారి అన్నారు. మండలంలోని కొండిపర్రు అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రుక్మిణి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎం పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి



వసతి గృహ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాము

గుడివాడరూరల్: ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలోని సాంఘిక సంక్షేమ శాఖ, బీసీ సంక్షేమశాఖ వసతి గృహాల అధికారులతో ఎమ్మెల్యే రాము తన కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. తొలుత బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ గురవమ్మ, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటకృష్ణలు వసతి గృహాల వివరాలను ఎమ్మెల్యేకు వివరించారు. నియోజకవర్గంలో బీసీ వసతి గృహాలు 6, సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలు 6 ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. అదేవిధంగా ఏమైనా సమస్యలు ఉండే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కాగా వసతి గృహాల్లో మరుగుదొడ్ల సమస్య ఉందని ఎమ్మెల్యేకు వివరించగా.. అక్కడే ఉన్న మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు వెంటనే స్పందించి తన సొంత నిధులు రూ.1.50 లక్షలు అందించారని, మిగిలిన దాతల సహాయ సహకారాలతో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.

ఎమ్మెల్యే రాముకు శుభాకాంక్షలు తెలిపిన ఐఎంఏ వైద్యులు



ఎమ్మెల్యే రామును అభినందిస్తున్న ఐఎంఏ వైద్యులు

గుడివాడరూరల్: ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందిన వెనిగండ్ల రామును ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నేతలు బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ పాలడుగు వెంకట్రావ్, ఉపాధ్యక్షుడు మాగంటి శ్రీనివాస్, సభ్యులు కానుకొల్లు శ్రీనివాస్, ఉండవల్లి సురేష్ కుమార్ ఎమ్మెల్యేకు నోట్ పుస్తకాలు అందజేసి అభినందించారు.అనంతరం ఈనెల 22వ తేదీన ప్రారంభించే సపోర్టింగ్ స్కాలర్స్ సంస్థ ఆవిర్భావ కార్యక్రమంలో పాల్గొనాలని ప్రముఖ వైద్యులు పొట్లూరి వంశీ ఎమ్మెల్యేను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో 9,10 తరగతుల్లో ప్రతిభకనబర్చిన మొదటి 10 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌తో పాటు ఉపాధ్యాయులకు ద్రోణాచార్య అవార్డులను అందజేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి తమ సంస్థ ద్వారా కృషి చేస్తున్నామని పొట్లూరి వివరించారు.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



వాడవల్లి యూపీ స్కూల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



పెయ్యేరు పాఠశాల్లో పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న ఉపాధ్యాయులు

ముదినేపల్లి రూరల్: మండలంలోని పలు పాఠశాలల్లో బుధవారం విద్యార్థులకు ఉచిత పాఠ్య, నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. వాడవల్లి యూపీ స్కూల్లో ప్రధానోపాధ్యాయురాలు సాయి లక్ష్మి ఆధ్వర్యంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు వీరంకి వెంకటేశ్వరరావు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేశారు. పూర్వ విద్యార్థి ఉద్దగిరి సత్యనారాయణ విద్యార్థులకు ఆట వస్తువులను అందించారు. అలాగే పెయ్యేరు పాఠశాలలో ఉపాధ్యాయులు బేతాల రాజేంద్రప్రసాద్, సీహెచ్ చక్రధర్, విద్యార్థుల తలిదండ్రుల సమక్షంలో పాఠ్య పుస్తకాలు అందజేశారు. ఇతర పాఠశాలల్లో సైతం స్థానిక నేతలు, ఉపాధ్యాయులు విద్యార్థులకు పుస్తకాలు అందించారు.

దొడ్డిపట్లలో..

కైకలూరు: కైకలూరు మండలం దొడ్డిపట్ల ఉన్నత పాఠశాల్లో స్కూల్ కిట్లను ఎంపీపీ అడవి కృష్ణ బుధవారం పంపిణీ చేశారు. అదేవిధంగా కైకలూరు పంచాయతీ పరిధి వెలంపేటలో సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి పుస్తకాలను విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎండీ జహీర్, దొడ్డిపట్ల సర్పంచ్ చెరుకువాడ బలరామరాజు, హెచ్‌ఎం కట్టా విష్ణుమూర్తి, డి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీలో అడ్మిషన్లు ప్రారంభం

కైకలూరు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో 2024–2025 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభించామని, పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులందరూ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ ఎస్.శాంతి జ్యోతి బుధవారం కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీఓ ఎంఎస్ నంబర్ 28 (స్కూల్ ఎడ్యుకేషన్) ప్రకారం ఇంటర్ ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, 12 నోటు పుస్తకాలు, బ్యాగ్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశం కేవలం ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 94949 11486లో సంప్రదించాలని పేర్కొన్నారు.

వివాహిత అదృశ్యంపై కేసు నమోదు

తోట్లవల్లూరు: వివాహిత అదృశ్యంపై తోట్లవల్లూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. గ్రామంలోని ఎస్సీ వాడకు చెందిన మల్లీశ్వరికి ఉయ్యూరు మండలం గండిగుంటకు చెందిన తలకటూరి సురేష్‌తో వివాహమైంది. భర్తతో విభేదాల కారణంగా ఆమె కొంతకాలంగా తల్లి కృపాబాయమ్మ వద్ద ఉంటోంది. ఈ నెల 11వ తేదీ తెల్లవారుజామున మల్లీశ్వరి ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఎంత ప్రయత్నించినా ఆమె ఆచూకీ లభ్యం కాకపోవడంతో కుమార్తె అదృశ్యంపై తల్లి కృపాబాయమ్మ బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఎస్ఐ విశ్వనాథ్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

సేవాసదనం నిర్మాణానికి విరాళం

గన్నవరం: స్థానిక పాత గన్నవరంలోని శ్రీలక్ష్మీతిరుపతమ్మ ఆలయం ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న సేవాసదనం నిర్మాణానికి ఇరువురు దాతలు రూ.2.50 లక్షలు విరాళాలు అందజేశారు. గ్రామానికి చెందిన కొడాలి ఈశ్వర్‌ప్రసాద్, సంధ్యారాణి దంపతులు రూ.2 లక్షల విరాళం బుధవారం ఆలయ కమిటీ అధ్యక్షుడు జాస్తి శ్రీధర్‌కు అందజేశారు. తాడేపల్లిగూడెంకు చెందిన లంక శ్రీనివాస్ దంపతులు రూ.50 వేలు విరాళం ఇచ్చారు. భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న సేవాసదనం నిర్మాణానికి స్వచ్ఛందంగా ముందుకువచ్చి విరాళాలు అందజేస్తున్న భక్తులకు శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు.

అన్న క్యాంటిన్ ప్రారంభం



అన్న క్యాంటిన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్

కైకలూరు: జనసేన అధినేత కొణిదెల పవన్ కల్యాణ్ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో కైకలూరు తాలూకా సెంటర్‌లో అన్న క్యాంటిన్‌ను ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. జనసేన, టీడీపీ సంయుక్తంగా దీనిని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా అన్న క్యాంటిన్లను ఏర్పాటు చేసే వరకు ప్రతిరోజూ దాతల విరాళంలో ఉచిత భోజనాలు అందించాలన్నారు. పుట్టినరోజు వంటి వేడుకలను ఇక్కడ అన్నదానం రూపంలో జరుపుకోవాలన్నారు. అనంతరం సమీప ట్రావెలర్స్ బంగ్లాను పరిశీలించి స్టేజీ మరమ్మతులు, షెడ్డు నిర్మాణానికి అంచనాలు రూపొందిచాలని ఆదేశించారు. అక్కడే అంగన్‌వాడీ కార్యకర్తలు కలసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. అంగన్‌వాడీల సమస్యలపై దృష్టి సారించాలన్నారు. కామినేని వరహాపట్నం ఇంటి వద్ద జిల్లా వ్యవసాయాధికారి షేక్ హబీబ్ బాషా, ఏడీఏలు ఆర్.గంగధరరావు, జి.వెంకటరమణ, ఏఓలు కలసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం రైతులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా సబ్సిడీపై విత్తనాలు పంపిణీ చేశారు. కైకలూరు ఎన్జీవోస్ కాలనీలో ఓమౌజయః మందిరాన్ని సందర్శించారు. శ్రీరామకృష్ణ సేవ సమితిలో ఉచిత ట్యూటోరియల్ వద్దకు వచ్చి విద్యార్థులకు పుస్తకాలు అందించారు. కలిదిండి మండలం కోరుకొల్లు పంచాయతీకి చెందిన నాలుగు ఎకరాల రెండు చెరువులను తాగునీటి చెరువులుగా మార్పు చేయడానికి కొబ్బరికాయ కొట్టారు. కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు త్రినాథరాజు, కొల్లి బాబీ, పూలా రాజీ, మంగినేని రామకృష్ణ, తోట లక్ష్మీ, సర్పంచ్ నవరత్నకుమారి, వీరాబత్తిన సుధ, జానీ, ఏఈ శ్రీను, కెకె.బాబు, ఉస్మాన్, పి.రాధాకృష్ణ, వీరంకి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
కోరుకొల్లు బ్రాంచ్ (01346), కోరుకొల్లు, ఏలూరు జిల్లా

APPENDIX-IV స్వాధీనత ప్రకటన (రూల్-8(1)) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారము స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కోరుకొల్లు బ్రాంచ్ (01346), కోరుకొల్లు, ఏలూరు జిల్లా, యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 వందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో సదరు నోటీసులు అందిన తేదీ నుండి 60 రోజులలోగా ఆ నోటీసులలో పేర్కొనబడిన మొత్తములను చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలను / హామీదారులను కోరుతూ దిగువ ఉదహరించిన తేదీలలో డిమాండ్ నోటీసులను జారీ చేశారు.

ఋణగ్రహీతలు/హామీదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 వందలి సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4)కు అనుబంధమైన రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని తేది.14-06-2024న స్వాధీనత తీసుకోవడమైనది. ఋణగ్రహీతలు/ హామీదారు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ముఖ్యంగా ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఏవిధ లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తులకు సంబంధించిన ఏవిధమైన లావాదేవీలైనా క్రింద పేర్కొనబడిన బాకీ మొత్తములు మరియు వాటిపై వడ్డీకి మరియు ఇతర ఖర్చులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కోరుకొల్లు బ్రాంచ్ (01346), కోరుకొల్లు, ఏలూరు జిల్లా, వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకునుటకై శ్రద్ధ వహించవలెను.

ఋణగ్రహీతలు & హామీదారుల పేర్లు మరియు చిరునామా

1 ఎ) ఋణగ్రహీతల పేర్లు చిరునామా : శ్రీమతి కేశిరెడ్డి రాజేశ్వరి, భర్త : వీరాస్వామి, డి.నెం.5-15, కోరుకొల్లు, కలిదిండి మండలం, ఏలూరు జిల్లా – 521343 మరియు హామీదారులు: 1. శ్రీమతి కూనపురెడ్డి లక్ష్మీ రమ, భర్త :రమేష్ బాబు, డి.నెం.6-104/3-21, ఫ్లాట్ నెం.402, సాయి శేషు అపార్ట్‌మెంట్, గొల్లపూడి, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా – 521225. 2. శ్రీ కేశిరెడ్డి గంగరాజు, తండ్రి: వీరాస్వామి, డి.నెం.5-15, కోరుకొల్లు, కలిదిండి మండలం, ఏలూరు జిల్లా – 521343 (KCC.Loan A/c. No's. 40398086952)
బి) బకాయిపడిన సొమ్ము : తేది.05-04-2024 వరకు వడ్డీతో కలిపి రూ.1,29,42,488/- (అక్షరాల ఒక కోటి ఇరవై తొమ్మిది లక్షల నలభై రెండు వేల నాలుగు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తేది.06-04-2024 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
సి) డిమాండ్ నోటీసు తేది : 05-04-2024 — స్వాధీనత తేది : 14-06-2024

2 ఎ) ఋణగ్రహీతల పేర్లు చిరునామా : శ్రీ కేశిరెడ్డి గంగరాజు, తండ్రి : వీరాస్వామి, డి.నెం.5-15, కోరుకొల్లు, కలిదిండి మండలం, ఏలూరు జిల్లా – 521343 మరియు హామీదారులు: 1. శ్రీమతి కేశిరెడ్డి రాజేశ్వరి, భర్త : వీరాస్వామి, డి.నెం.5-15, కోరుకొల్లు, కలిదిండి మండలం, ఏలూరు జిల్లా – 521343. 2. శ్రీమతి కూనపురెడ్డి లక్ష్మీ రమ, భర్త :రమేష్ బాబు, డి.నెం.6-104/3-21, ఫ్లాట్ నెం.402, సాయి శేషు అపార్ట్‌మెంట్, గొల్లపూడి, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా – 521225(KCC.Loan A/c. No's.35246711120)
బి) బకాయిపడిన సొమ్ము : తేది.05-04-2024 వరకు వడ్డీతో కలిపి రూ.1,51,87,351/- (అక్షరాల ఒక కోటి యాభై ఒక్క లక్షల ఎనభై ఏడు వేల మూడు వందల యాభై ఒక్క రూపాయలు మాత్రమే) + తేది.06-04-2024 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
సి) డిమాండ్ నోటీసు తేది : 05-04-2024 — స్వాధీనత తేది : 14-06-2024

3 ఎ) ఋణగ్రహీతల పేర్లు చిరునామా : శ్రీమతి కేశిరెడ్డి ఈశ్వరమ్మ, భర్త : గంగరాజు, డి.నెం.5-15, కోరుకొల్లు, కలిదిండి మండలం, ఏలూరు జిల్లా – 521343 మరియు హామీదారులు: 1. శ్రీమతి కూనపురెడ్డి లక్ష్మీ రమ, భర్త :రమేష్ బాబు, డి.నెం.6-104/3-21, ఫ్లాట్ నెం.402, సాయి శేషు అపార్ట్‌మెంట్, గొల్లపూడి, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా – 521225. 2. శ్రీ కేశిరెడ్డి గంగరాజు, తండ్రి: వీరాస్వామి, డి.నెం.5-15, కోరుకొల్లు, కలిదిండి మండలం, ఏలూరు జిల్లా – 521343. 3. శ్రీమతి కేశిరెడ్డి రాజేశ్వరి, భర్త : వీరాస్వామి, డి.నెం.5-15, కోరుకొల్లు, కలిదిండి మండలం, ఏలూరు జిల్లా – 521343. (KCC.Loan A/c. No's.40421958489)
బి) బకాయిపడిన సొమ్ము : తేది.05-04-2024 వరకు వడ్డీతో కలిపి రూ.1,63,51,163/- (అక్షరాల ఒక కోటి అరవై మూడు లక్షల యాభై ఒక్క వేల నూట అరవై మూడు రూపాయలు మాత్రమే) + తేది.06-04-2024 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
సి) డిమాండ్ నోటీసు తేది : 05-04-2024 — స్వాధీనత తేది : 14-06-2024

పైన తెలిపిన ఋణగ్రహీతల యొక్క ఆస్తి వివరములు

శ్రీమతి కేశిరెడ్డి రాజేశ్వరి గారి ఆస్తి : ఆస్తి నెం.1:- కృష్ణాజిల్లా, బంటుమిల్లి ఎస్ఆర్‌ఓ, ముదినేపల్లి మండలం, వైవాక గ్రామం వద్ద సబ్ డివిజన్ ఆర్.ఎస్.నెం.526/1ఎ, ఆర్.ఎస్.నెం.526/1 లోని ఎ.0.48 సెంట్లు ఫిష్ ట్యాంక్‌గా మారిన ఆస్తి రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.1017/2011, తేది.24.06.2011 ప్రకారం శ్రీమతి కేశిరెడ్డి రాజేశ్వరి, భర్త : వీరాస్వామి గారికి చెందినది. హద్దులు : ఉత్తరం : గొల్లపల్లి సావిత్రమ్మ గారి భూమి, దక్షిణం: లక్కోజి సూర్యనారాయణ గారి భూమి, తూర్పు : సరహారశెట్టి వెన్నయ్య గారి భూమి, పడమర : సరహారశెట్టి రామాంజనేయులు గారి భూమి.
ఆస్తి నెం.2:- కృష్ణాజిల్లా, బంటుమిల్లి ఎస్ఆర్‌ఓ, ముదినేపల్లి మండలం, వైవాక గ్రామం వద్ద సబ్ డివిజన్ ఆర్.ఎస్.నెం.530/1, ఆర్.ఎస్.నెం.530 లోని ఎ.2.00 సెంట్లు ఫిష్ ట్యాంక్‌గా మారిన ఆస్తి రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.1907/2011, తేది.15.09.2011 ప్రకారం శ్రీమతి కేశిరెడ్డి రాజేశ్వరి, భర్త : వీరాస్వామి గారికి చెందినది. హద్దులు : ఉత్తరం : సప్పుడు అప్పారావు గారి భూమి, దక్షిణం: సమ్మెట దుర్గా భవాని & ధర్మారావు గార్ల భూమి, తూర్పు: ధర్మవరపు సూర్యనారాయణ గారి భూమి, పడమర : పంట బోదె.
కేశిరెడ్డి గంగరాజు గారి ఆస్తి : కృష్ణాజిల్లా, బంటుమిల్లి ఎస్ఆర్‌ఓ, ముదినేపల్లి మండలం, వైవాక గ్రామం వద్ద ఆర్.ఎస్.నెం.528/1 లోని ఎ.1.10 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం.527/1 లోని ఎ.0.94 సెంట్లు మొత్తం కలిపి ఎ.2.04 సెంట్లు విస్తీర్ణం ఫిష్ ట్యాంక్‌గా మారిన ఆస్తి రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.2399/2013, తేది.10.12.2013 ప్రకారం శ్రీ కేశిరెడ్డి గంగరాజు, తండ్రి : వీరాస్వామి గారికి చెందినది. హద్దులు : ఉత్తరం : పొలిమేర ఫుంత, దక్షిణం: కూనపరెడ్డి లక్ష్మీ రమ గారి భూమి, తూర్పు : బోయిన వీర రాఘవులు & ఇతరుల భూమి, పడమర : దరఖాస్తుదారుని భూమి.
కూనపరెడ్డి లక్ష్మీరమ గారి ఆస్తి : ఆస్తి నెం.1:- కృష్ణాజిల్లా, బంటుమిల్లి ఎస్ఆర్‌ఓ, ముదినేపల్లి మండలం, వైవాక గ్రామం వద్ద ఆర్.ఎస్.నెం.529 ప్రస్తుతం సబ్ డివైడెడ్ ఆర్.ఎస్.నెం.529-ఎ లోని ఎ.4.02 సెంట్లు మొత్తంలో ఎ.0.99.1/4 సెంట్లు ఫిష్ ట్యాంక్‌గా మారిన ఆస్తి రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.803/2012, తేది.19.04.2012 ప్రకారం శ్రీమతి కూనపరెడ్డి లక్ష్మీ రమ, భర్త : రమేష్ బాబు గారికి చెందినది. హద్దులు : ఉత్తరం : పంట మరియు మురుగు బోదె, దక్షిణం: కూనపరెడ్డి లక్ష్మీ రమ గారి భూమి, తూర్పు : సింగనపల్లి సత్యనారాయణ గారు అమ్మిన దరఖాస్తుదారుని భూమి, పడమర : సింగనపల్లి రామారావు గారు అమ్మిన దరఖాస్తుదారుని భూమి.
ఆస్తి నెం.2:- కృష్ణాజిల్లా, బంటుమిల్లి ఎస్ఆర్‌ఓ, ముదినేపల్లి మండలం, వైవాక గ్రామం వద్ద ఆర్.ఎస్.నెం.529 ప్రస్తుతం సబ్ డివైడెడ్ ఆర్.ఎస్.నెం.529-ఎ లోని ఎ.4.02 సెంట్లు మొత్తంలో ఎ.1.50.1/2 సెంట్లు ఫిష్ ట్యాంక్‌గా మారిన ఆస్తి రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.808/2012, తేది.19.04.2012 ప్రకారం శ్రీమతి కూనపరెడ్డి లక్ష్మీ రమ, భర్త : రమేష్ బాబు గారికి చెందినది. హద్దులు : ఉత్తరం: పంట బోదె మరియు మురుగు బోదె, దక్షిణం: కూనపరెడ్డి లక్ష్మీ రమ గారి భూమి, తూర్పు : సింగనపల్లి సూర్యనారాయణ గారు అమ్మిన దరఖాస్తుదారుని భూమి, పడమర : సింగనపల్లి పార్థసారథి గారు అమ్మిన దరఖాస్తుదారుని భూమి.
ఆస్తి నెం.3:- కృష్ణాజిల్లా, బంటుమిల్లి ఎస్ఆర్‌ఓ, ముదినేపల్లి మండలం, వైవాక గ్రామం వద్ద ఆర్.ఎస్.నెం.529 ప్రస్తుతం సబ్ డివైడెడ్ ఆర్.ఎస్.నెం.529-ఎ లోని ఎ.4.02 సెంట్లు మొత్తంలో ఎ.0.99.1/4 సెంట్లు ఫిష్ ట్యాంక్‌గా మారిన ఆస్తి రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.804/2012, తేది.19.04.2012 ప్రకారం శ్రీమతి కూనపరెడ్డి లక్ష్మీ రమ, భర్త : రమేష్ బాబు గారికి చెందినది. హద్దులు : ఉత్తరం: పంట మరియు మురుగు బోదె, దక్షిణం: కూనపరెడ్డి లక్ష్మీ రమ గారి భూమి, తూర్పు : మురుగు బోదె, పడమర : సింగనపల్లి సూర్యనారాయణ రావు గారు అమ్మిన దరఖాస్తుదారుని భూమి.
ఆస్తి నెం.4:- కృష్ణాజిల్లా, బంటుమిల్లి ఎస్ఆర్‌ఓ, ముదినేపల్లి మండలం, వైవాక గ్రామం వద్ద ఆర్.ఎస్.నెం.530 ప్రస్తుతం సబ్ డివైడెడ్ ఆర్.ఎస్.నెం.530-3 లోని ఎ.4.38 సెంట్లు మొత్తంలో ఎ.1.00 సెంట్లులో ఎ.0.98 సెంట్లు విస్తీర్ణం ఫిష్ ట్యాంక్‌గా మారిన ఆస్తి రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.787/2012, తేది.18.04.2012 ప్రకారం శ్రీమతి కూనపరెడ్డి లక్ష్మీ రమ, భర్త : రమేష్ బాబు గారికి చెందినది. హద్దులు : ఉత్తరం: సింగనపల్లి సత్యనారాయణ గారి భూమి, దక్షిణం: చెన్నంశెట్టి సత్యవతమ్మ గారి భూమి, తూర్పు : డి. వెంకటేశ్వరరావు & ఇతరులు అమ్మిన దరఖాస్తుదారుని భూమి, పడమర : సింగనపల్లి సత్యనారాయణ గారి భూమి.
ఆస్తి నెం.5:- కృష్ణాజిల్లా, బంటుమిల్లి ఎస్ఆర్‌ఓ, ముదినేపల్లి మండలం, వైవాక గ్రామం వద్ద ఆర్.ఎస్.నెం.527/2 ప్రస్తుతం సబ్ డివైడెడ్ ఆర్.ఎస్.నెం.527-2బి లోని ఎ.2.28 సెంట్లు మొత్తంలో ఎ.2.03 సెంట్లులో ఎ.0.64 సెంట్లు విస్తీర్ణం ఫిష్ ట్యాంక్‌గా మారిన ఆస్తి రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.769/2012, తేది.18.04.2012 ప్రకారం శ్రీమతి కూనపరెడ్డి లక్ష్మీ రమ, భర్త : రమేష్ బాబు గారికి చెందినది. హద్దులు : ఉత్తరం: కేశిరెడ్డి రాజేశ్వరి గారి భూమి, దక్షిణం: కేశిరెడ్డి రాజేశ్వరి గారి భూమి, తూర్పు : సప్పుడు సింహాచలం గారి భూమి, పడమర : పంట మరియు మురుగు బోదె.
శ్రీ కేశిరెడ్డి వీరాస్వామి (మరణించినారు) గారి యొక్క చట్టబద్ధ వారసులు 1. శ్రీమతి కేశిరెడ్డి రాజేశ్వరి, భర్త : వీరాస్వామి, 2. శ్రీ కేశిరెడ్డి గంగరాజు, తండ్రి : వీరాస్వామి & శ్రీమతి కూనపరెడ్డి లక్ష్మీ రమ, భర్త : రమేష్ బాబు గార్ల ఆస్తులు :- ఆస్తి నెం.1:- కృష్ణాజిల్లా, కైకలూరు ఎస్ఆర్‌ఓ, కలిదిండి మండలం, కోరుకొల్లు గ్రామం & గ్రామ పంచాయితీ వద్ద ఆర్.ఎస్.నెం.97/5 లోని ఎ.1.22 సెంట్లు మొత్తంలో 865 చ॥గజాలు లేదా 17656 చ॥లింకులు లేదా 718.20 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.204/2010, తేది.25.01.2010 ప్రకారం కలదు. హద్దులు : ఐటమ్ నెం.1: 796 చ॥గజాలు లేదా 16440 చ॥లింకుల హద్దులు: ఉత్తరం: వందన కోటేశ్వరరావు గారి ఆస్తి – 125 లింకులు, దక్షిణం: దారి స్థలం యొక్క ఐటమ్ నెం.2 కొంతమేర మరియు పట్వారి రాఘవరావు గారి ప్రహరీ గోడ – 115 లింకులు, తూర్పు : అమ్మకందారుల స్థలంలోని ఇంటి గోడ – 130 లింకులు, పడమర : ఉమ్మడి దారి – 144 లింకులు.
ఐటమ్ నెం.2: 59 చ॥గజాలు లేదా 1215 చ॥లింకుల హద్దులు: ఉత్తరం: ఐటమ్ నెం.1 ఆస్తి – 69 లింకులు, దక్షిణం: బైపాస్ రోడ్డు – 66 లింకులు, తూర్పు : కొలుసుపల్లి సత్యనారాయణ గారి ఆస్తి – 18 లింకులు, పడమర : పట్వారి రాఘవరావు గారి ప్రహరీ గోడ – 18 లింకులు.
ఆస్తి నెం.2:- కృష్ణాజిల్లా, కైకలూరు ఎస్ఆర్‌ఓ, కలిదిండి మండలం, కోరుకొల్లు గ్రామం & గ్రామ పంచాయితీ వద్ద ఆర్.ఎస్.నెం.101 లోని ఎ.10.22 సెంట్లు మొత్తంలో ఎ.0.4.1/2 సెంట్లు లేదా 217.8 చ॥గజాలు లేదా 182.95 చ॥మీ॥ల ఖాళీ స్థల విస్తీర్ణంలో డోర్ నెం.5-15తో గల భవనం యావత్తు ఆస్తి రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.908/2009, తేది.18.04.2009 ప్రకారం కలదు. హద్దులు : ఉత్తరం: కేశిరెడ్డి వీర కోటేశ్వరి గారి ఆస్తి ప్రక్కన టెన్త్ కేశిరెడ్డి రామచంద్రరావు గారి దారి, దక్షిణం: పంచాయితీ బజారు, తూర్పు : పంచాయితీ బజారు, పడమర : కేశిరెడ్డి రామచంద్రరావు గారి స్థలం.
ఆస్తి నెం.3:- కృష్ణాజిల్లా, కైకలూరు ఎస్ఆర్‌ఓ, కలిదిండి మండలం, కోరుకొల్లు గ్రామం & గ్రామ పంచాయితీ వద్ద ఆర్.ఎస్.నెం.118/8 లోని ఎ.0.09 సెంట్లు మొత్తంలో 117 చ॥గజాలు లేదా 98.28 చ॥మీ॥ల ఖాళీ స్థల విస్తీర్ణంలో డోర్ నెం.5-112/1తో గల ఆర్‌సీసీ రూఫ్ భవనం యావత్తు ఆస్తి రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.1571/2007, తేది.21.06.2007 ప్రకారం కలదు. హద్దులు : ఉత్తరం: గొడవర్తి సీతారామయ్య గారి స్థలం – 61.6 అ॥లు, దక్షిణం: ప్రహరీ గోడ మరియు ఆ తరువాత పంచాయితీ బజారు – 61.6 అ॥లు, తూర్పు : ఆర్ & బి రోడ్డు – 17.1/2 అ॥లు, పడమర : ప్రహరీ గోడ మరియు ఆ తరువాత పంచాయితీ బజారు – 16.7 అ॥లు,

తేది : 14-06-2024, ప్రదేశం : కోరుకొల్లు — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా